# ఓ వెన్నెల రాత్రి

— పిటూరి భాస్కరమ్మ

ఆకాశంలో చంద్రుడు వెండి వెన్నెలలు వెదజల్లుతున్నాడు.

కిటికీలో నుంచి బయటకు చూస్తున్నాడు భూపాల్.

పాల లాంటి వెన్నెల ప్రకృతిని రస సందీప్తం చేస్తోంది. చరాచర ప్రపంచం వెలుగు ధారలలో ఆనంద తాండవం చేస్తూంది. భూపాల్ మనస్సు కూడా అలానే వుంది.

ఇంకాస్తసేపట్లో తన నూతన జీవన ప్రాంగణంలోకి అడుగుపెట్టబోయే రాగిణి చుట్టూ అతని ఆలోచనలు పరిభ్రమిస్తున్నాయి.

భూపాల్కీ, రాగిణికీ అంతకు ముందురోజే పెళ్లయ్యింది. ఆ రోజు శోభనం. పురోహితుడి ఆధ్వర్యంలో జరగాల్సిన తంతులన్నీ జరిగాక భూపాల్ శోభనం గదిలోకి వెళ్లాడు.

పాల గ్లాసుని చేతిలో పెట్టి పదహారేళ్ల పడుచుల దగ్గర నుంచి పండు ముత్తయిదువల వరకూ పరాచకాలాడుతూంటే ఎర్రబారిన ముఖాన్ని పాతాళంలోకి వంచేసుకుని, రూపుదాల్చిన గులాబీలా సిగ్గుతో ముడుచుకుపోతోంది రాగిణి. ఎవరు ఎంతలా చెప్పినా ఒక పట్టాన నిల్చున్న చోటునుంచి అడుగు ముందుకు వెయ్యటం లేదు.

అక్కడ జరుగుతున్నదంతా లీలామాత్రంగా భూపాల్కు కనిపిస్తూనే వుంది.

చిత్రంగా ఆ 'అనుభవం' రాగిణికి క్రొత్తదా, కాదా? అని అనుమానం వచ్చిందతనికి. ఏమో మరి. డిగ్రీ చేసిందట. కాలేజీ బ్యూటీ అయ్యుంటుంది. ఎంత మందో అబ్బాయిలకు ఆరాధ్య దేవతగా అలరారి వుంటుంది. ఆ అనుభవం చవిచూసే వుంటుందేమో...

నిజం చెప్పాలంటే తనుమాత్రం మడి కట్టుకున్నాడా? లేదే! అప్పుడు ఆ సంఘటన గుర్తుకొచ్చింది భూపాల్కి. ఎప్పుడు జరిగిందది? సరిగ్గా మూడేళ్లు అయ్యుంటుంది. కానీ నిన్నమొన్న జరిగినట్లు నిత్య నూతనంగా అనిపిస్తుంది తనకు.

ఎంత తియ్యని అనుభవం!

ఆరోజూ ఇలాగే వెన్నెల రాత్రి.

''ఏరా! ఎన్నిసార్లు మా ఊరికి రమ్మన్నా ఏదో వంకతో తప్పించుకుంటున్నావ్. ఇప్పుడు నాకు మేరేజ్ సెటిలయ్యింది. ఇప్పుడు కూడా నువ్వు రాకపోతే నీకూ నాకూ రామ్ రామ్'' అని శుభలేఖతో పాటే వార్నింగ్ జత చేసి మరీ పంపాడు కిశోర్.

పల్లెటూళ్లంటే ఇష్టంలేదు భూపాల్కి. అందుకనే ఏదో వంకతో అన్నాళ్లూ తప్పించుకుంటూ వచ్చాడు. కానీ ఇప్పుడు తప్పదు. ఈసారి కూడా వెళ్లకుండా వంక పెడితే అన్నంత పనీ చేస్తాడు కిశోర్.

తనుండే పట్నం నుంచి పదమూడు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించేక నరసారావుపేటలో బస్సు దిగి అక్కడ నుంచి మరో మూడు కిలోమీటర్ల దూరం రిక్షాలోకాని జట్కాలోకాని ప్రయాణం చేస్తే అప్పుడు వస్తుందా ఊరు.

కిశోర్ రాసిన ఉత్తరంలోని అడ్రెస్ ప్రకారం ప్రయాణం చేసి ఆ ఊరికి వెళ్లేసరికి రాత్రి తొమ్మిది దాటింది. స్నేహితులను చుట్టూ వేసుకుని బాతాఖానీ కొడుతూన్న పెళ్లికొడుకు కిశోర్ తనను చూస్తూనే ఒక్క పరుగున వచ్చి వాటేసుకున్నాడు.

''ఇక చాల్లే. మా చెల్లాయి చూస్తే జెలసీగా ఫీలవుతుంది వదులు'' అన్నాడు తను.

''చెల్లాయా?'' వెర్రిముఖం పెట్టాడు కిశోర్.

''అదేరా మీ కాబోయే శ్రీమతి'' అన్నాడు తను నవ్వుతూ.

''ఓహ్ అదా. ఆలూ లేదు చూలూ లేదు. కొడుకు పేరు ఏదో అన్నారట వెనకటికి'' అన్నాడు కిశోర్ తనూ నవ్వుతూ.

''ఏం ఎందుకు లేదూ? మరో ఆరుగంటల్లో ఆలు వస్తుంది. ఆవిడొచ్చాక చూలు ఎలానూ వస్తుంది. ఆ తర్వాత కొడుక్కి పేరు పెట్టవా ఏంటి?''

''సర్లే ఈ సోదంతా ఎందుగ్గాని వెళ్లి స్నానం చేసిరా. భోజనం చేద్దాం'' అన్నాడు కిశోర్. అంటూనే ఒక కుర్రవాడిని పిల్చి స్నానానికి ఏర్పాటు చేయించాడు.

చల్లని నీళ్లతో స్నానం చేసి పైజమా, లాల్చీ వేసుకుని తల దువ్వుకుంటూంటే ఆ అబ్బాయే వచ్చి కిశోర్ భోజనానికి రమ్మన్నాడంటూ పిల్చుకు వెళ్లాడు.

పెళ్లికొడుకు ప్రక్కనే తనకూ వడ్డించారు. కిశోర్ టిఫిన్ తీసుకున్నాడంతే. భోజనం చెయ్యకూడదట. తను మాత్రం ఉదయమనగా బయలుదేరి త్రోవలో ఏమీ ఎక్కువగా తీసుకోలేదేమో ఫుల్గా లాగించేశాడు.

''ఓ ఆటేద్దాంరా'' అన్నాడు కిశోర్.

''నన్నొదిలెయ్ గురూ! నిద్రొచ్చేస్తోంది. బస్సులో కూచోటానిక్కూడా సౌకర్యంగా లేదు. మళ్లీ ముహూర్తం టైమ్కి లేవాలి గదా! ఎక్కడయినా కాస్త జాగా చూపిస్తే పడుకుంటా. నా బంగారు తండ్రివి కదూ!''

ఏ కళనున్నాడో కిశోర్ తన మొర ఆలకించాడు.

''చూడూ డాబా మీద చల్లగా వుంటుంది. మెట్ల గది తలుపులు వేసుకుంటే ఎవరూ వచ్చి డిస్టర్బ్ చేయరు. కుంభకర్ణుడి తాతలా పడుకో. ముహూర్తం టైమ్కు లేవాలి సుమా. అలారం పెట్టుకో'' అంటూ తన గదిలోంచి అలారం టైమ్పీస్ తెప్పించాడు కిశోర్.

''థాంక్సురా'' అంటూ దాన్ని పుచ్చుకుని డాబా ఎక్కాడు తను.

మెట్ల గది తలుపులు మూసి గడియ పెట్టాడు. ''అబ్బ స్వర్గంలా వుంది'' అనుకుంటూ ముందుకు నడిచాడు.

పిట్టగోడకు దట్టంగా అల్లుకున్న సన్నజాజి పొద విరగబూచి సుగంధాలను విరజిమ్ముతూంది. ఆకాశంలో చంద్రుడు ఉజ్వలంగా ప్రకాశిస్తున్నా పిట్టగోడ ప్రక్కన క్రీ నీడగానే వుంది. అప్పటికే అక్కడ పరుపు పరచి తెల్లని దుప్పటి వేయబడి వుంది.


వెన్నెల వెలుగులో అలారాన్ని ముహూర్తం టైమ్కు అరగంట ముందు మ్రోగేలా ఫిక్స్చేసి పరుపు ప్రక్కగా వుంచి పక్కమీద వాలబోతూ త్రుళ్లి పడ్డాడు.

ఆసరికే అక్కడ ఎవరో పడుకుని వున్నారు. పరీక్షగా

చూసాడు తను.

ఎవరో అమ్మాయి. యవ్వనపు జిగితో మెరిసిపోతూంది. చీకట్లో ముఖం మాత్రం సరిగ్గా కనిపించటం లేదు. గాలి విసురుకు పమిట పూర్తిగా స్థానభ్రంశం చెంది సమున్నతమైన వక్షభాగం లయబద్ధంగా కదులుతోంది. జాకెట్టుకు చీరకు మధ్యనున్న సన్నటి నడుము బంగారు రజను అద్దినట్లు తళతళ మెరిసిపోతోంది. తామర తూడుల్లాంటి చేతుల్ని బార్లా చాపింది.

ఆ భంగిమ ఆహ్వానిస్తున్నట్లుగా అనిపించింది భూపాలీకి. అతని హృదయం మోహనరాగం ఆలపిస్తోంది. అయాచితంగా లభించిన ఆ అందాన్ని అందుకో అందుకో అని వయసు ఒకటే తొందర చేస్తోంది. కాని తప్పు కదా అంటోంది మనస్సు.



చివరకు వయసే గెల్చింది. నెమ్మదిగా ఆమె చెంతకు చేరి ముఖం మీదకు వంగాడు. చిన్నగా తెరచుకున్న లక్కపిడత లాంటి నోరు ముద్దొచ్చేలా వుంది. అతని పెదిమలు ఆమె పెదిమలని కప్పేశాయి.

ఒక్కసారిగా త్రుళ్లిపడి లేవబోయిందామె. కాని భూపాల్ ఆమెకా అవకాశాన్ని ఇవ్వలేదు. రెండు చేతులనూ ఆమెకు ఇరువైపులా చేర్చి ఛాతీతో బలంగా అదిమిపెట్టాడు. ఆమె కదలటానికీ, కనీసం అరవటానికీ కూడా అవకాశం లేదు. ఒకవేళ అవకాశం వుండీ ఆమె అరచి కేకలు పెట్టినా మానవమాత్రులెవరూ ఆ దరిదాపుల్లోకి వచ్చే అవకాశం లేదు.

ఆమె దేహం నుంచి అవ్యక్త మధుర పరిమళం! బహుశా పెళ్లి సందర్భంగా ఖరీదైన సెంటుని స్ప్రే చేసుకుని వుంటుంది. మెల్లగా ఆమె జాకెట్ హుక్స్‌ని తొలగించాడు భూపాల్. ఆమె నుంచి ఏమీ ప్రతిఘటన ఎదురుకాలేదు. దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేని మెదడు పనిచేయటం మరిచిపోయి వుంటుంది.

భూపాల్ వసంతుడిలా ఆమె యౌవన వనం మీద విజృంభించాడు. ఆమె అనాఘ్రాత పుష్పం అని అతనికి తెలుస్తూనే వుంది. ఆ మాటకొస్తే అతనూ అంతే.

అరగంట గడిచింది. ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు.

''నన్ను క్షమించండి. మీరెవరో ఏమిటో మీ వివరాలు చెప్తే...'' అన్నాడు భూపాల్ మాటలు కూడదీసుకుంటూ.

''ఎందుకూ? చెప్తే పెళ్లి చేసుకుంటారా? సారీ మీకా అవకాశం రాదు. ఎందుకంటే నేను పుట్టినప్పుడే మా బావ పెళ్లాన్నయిపోయాను. వచ్చే కార్తీకంలోనే మా పెళ్లి'' అందామె సన్నగా.

''నాకు ఏం చేయాలో తోచటం లేదు. అసలిలా జరుగుతుందని అనుకోలేదు. ఇందులో నా తప్పు లేదని అననుగానీ పరిస్థితులు ఇలా జరగటానికి అనుకూలించాయి. చూడండి.

ఈ వెన్నెలా, ఈ పూల పరిమళం

ఈ రెండింటినీ కలబోసినట్లున్న మీ అందం నన్ను పిచ్చివాణ్ణి చేసాయి. కనీసం మీ పేరయినా చెప్పండి.''

''తెలుసుకుని ఏం చేస్తారు? అసలిలా జరగలేదని అనుకుని ఇద్దరం మరిచిపోతే సరి'' అందామె మెల్లగా లేచి.

వెన్నెల వెలుగులో ఆమె ముఖాన్ని చూడాలని ప్రయత్నించాడు భూపాల్. కాని సరిగ్గా అప్పుడే నల్లటి మబ్బు పెనుభూతంలా చంద్రుణ్ణి కప్పేసింది.

ఆమె రివ్వున తూనీగలా మెట్ల దగ్గర తలుపులు తెరచి క్రిందకు వెళ్లిపోయింది.

ఆ తర్వాత పెళ్లి సమయానికి లేవటానికి భూపాల్‌కు అలారం అవసరం రానేలేదు.

• • •

పెళ్లి సమయంలోనూ, ఆ తర్వాత కూడా ఆశగా, ఆరాటంగా అమ్మాయిలను పరిశీలించసాగాడు భూపాల్. ఎవరైనా చిన్న దరహాసం, పలకరింపూ చిలకరిస్తారేమో అని. కాని అతని ఆశ నిరాశే అయింది. కనీసం ఏ అమ్మాయి ముఖంలో అయినా ఆ 'మెరుపు' కనిపిస్తుందేమోనని పట్టుపట్టి చూసాడు. అదీ ఫలించలేదు.

''ఏంటిరోయ్! అమ్మాయిల్ని అలా తినేసేలా చూస్తున్నావ్. ఏంటి కథ?'' అన్నాడు కిశోర్ నవ్వుతూ.

త్రుళ్లిపడి అమ్మాయిల మీద నుంచి దృష్టి మరల్చుకున్నాడు భూపాల్. తర్వాత అటు కేసి చూడటం మానుకున్నాడు.

మర్నాడు తమ ఊరికి వచ్చేశాడు భూపాల్. ఆ రాత్రి అందిన మధురానుభూతిని మాత్రం ప్రతిరాత్రీ గుర్తు చేసుకుంటూనే వున్నాడు.

తలుపులు మూసిన శబ్దం అయితే కలలో నుంచి ఇలలోకొచ్చాడు భూపాల్.

రాగిణిని బలవంతంగా లోపలకు నెట్టి తలుపులు మూసి బయటనుంచి గడియ పెట్టారు ఆడవాళ్లు.

తల వంచుకుని గుమ్మం దగ్గరే పాలరాతి శిల్పంలా నిల్చుని వుంది రాగిణి. మెల్లగా మంచం దిగి ఆమెను సమీపించాడు భూపాల్. ఆమె భుజాల చుట్టూ చెయ్యి

# మాధురి పెళ్ళి



మాధురీదీక్షిత్ పెళ్ళి ఈ సంవత్సరంలోనే జరుగిపోయేలా వుంది. బాలీవుడ్ స్టూడియోల్లోని కొందరు ప్రముఖులు 'మనం త్వరలో మాధురి పెళ్ళికి హాజరు కావలసి వుంది కదా?!!' అనుకోవడం కొందరు జర్నలిస్ట్‌లు విన్నారు. ఈ విషయమే మాధురిని అడిగితే ఏమాత్రం ఖండించకుండా, నవ్వేసి ఊరుకుందట. అమెరికాలో వున్న రెండు సంబంధాలలో ఏదో ఒకటి త్వరలో ఫిక్స్ కావచ్చని వినికిడి. అన్నట్టు ఈమధ్యనే మాధురి సినీ పరిశ్రమలోని ప్రముఖులందరికి ఘనంగా పార్టీ ఇచ్చింది. ఆ పార్టీలో తన పెళ్ళి విషయం అనౌన్స్ చేయకపోయినా, అది 'ఫేర్‌వెల్' పార్టీ లాంటిదేనని అందరికీ తెలిసిపోయింది. సో! 'మాధురి పెళ్ళికూతురాయెనే' అని అమ్మలక్కలు త్వరలో పాడబోతున్నారట. కొంతమంది హిందీ హీరోయిన్లయినా 'మాధురి పెళ్ళి' వార్త విని సంతోషిస్తారు ఓ 'నెంబర్' తగ్గినందుకు!

*- జె.వి.బాబు*

వేసి కొనవ్రేలితో ఆమె చుబుకాన్ని ఎత్తి త్రుళ్ళిపడ్డాడు.

ఆ కలువ రేకుల నేత్రాల నుండి తుషార బిందువుల్లా జలజల రాలిపడ్డాయి కన్నీటి ధారలు.

''భయంగా వుందా రాగిణీ!'' అన్నాడు మృదువుగా.

కాదన్నట్టు తల ఊపింది. నెమ్మదిగా ఆమెను మంచం దగ్గరకు నడిపించి పాల గ్లాసు అందుకుని టేబుల్ మీద పెట్టాడు.

''పాలు తీసుకోండి. చల్లారిపోతాయి.''

''ఫర్వాలేదులే, కానీ విషయం చెప్పు. ఎందుకు కన్నీరు. నీకే పెళ్ళి ఇష్టం లేదా?'' అనునయంగా అడిగాడు భూపాల్.

ఇష్టమే అన్నట్లు తలూపింది.

''మరి ఎవరినైనా ప్రేమించావా?''

''ఆ, మా బావను'' అంది మెల్లగా తల వంచుకుని.

''అయితే అతన్నే చేసుకోకపోయావా?'' విసురుగా అన్నాడు భూపాల్.

రాగిణి బేలగా చూసింది.

''చేసుకునే వుందును. కాని మా పెళ్ళి ఆ దేవుడికే ఇష్టం లేదు'' అంది కన్నీటిని తుడుచుకుంటూ.

''ఏం చేసాడేమిటి?''

''ఆనంద్‌ని, అంటే మా బావను తన దగ్గరకు తీసుకెళ్ళిపోయాడు.''

త్రుళ్ళిపడ్డాడు భూపాల్.

''ఊరుకో రాగిణీ! మనిద్దరికీ రాసిపెట్టి వుంది. అందుకే దేవుడు మీ బావను తీసుకెళ్ళిపోయి వుంటాడు.''

''అదేం కాదు. బావను నేను మోసం చేసాను. అందుకే దేవుడికి కోపం వచ్చి అలా చేసాడు'' అంది రాగిణి ముఖాన్ని చేతులతో కప్పుకొని రోదిస్తూ.

''ఏం చేసావేమిటీ? అతన్ని చేసుకోనని చెప్పావా?''

''కాదు''

''మరి?''

''అతని కోసం పవిత్రంగా వుంచాల్సిన ఈ శరీరాన్ని మరొకరికి ధారాదత్తం చేసాను.''

శరాఘాతం తగిలినవాడిలా విలవిల లాడాడు భూపాల్. అతను కట్టుకున్న కలల సౌధాలు ఒక్కసారిగా నేలమట్టమై పోయాయి.

మౌనంగా, అసహనంగా ఆమెకేసి చూస్తుండిపోయాడు.

''నాకు తెలుసు చెబితే మీరు నన్ను అసహ్యించుకుంటారని. కాని చెప్పకుండా వుండలేను. ఎందుకంటే మిమ్మల్ని కూడా మోసం చేస్తే దేవుడు మిమ్మల్ని కూడా...'' తర్వాత వాక్యాన్ని ఎలా పూర్తిచేయాలో తెలియక ఆపేసింది.

ఆమె అంతరంగం అర్థమైంది భూపాల్‌కి. పాపం! అమాయకురాలు. జరిగింది బావకు చెప్పకపోవడం వల్లే అతడు చనిపోయాడనుకుంటూంది. అందుకే ఇప్పుడు తన జీవితం నాశనమైనాసరే కట్టుకున్నవాడికి అన్యాయం చెయ్యకూడదని నిజం చెప్పేసింది.

భూపాల్ మనస్సు ద్రవించింది. ఇంత స్వచ్ఛమైన అమ్మాయినా తను అసహ్యించుకున్నాడు.

ఒక్కసారిగా ఆమెను చుట్టేశాడు.

''పిచ్చీ! నీమీద నాకేమీ కోపం లేదు. పెళ్ళి అయ్యాక పతివ్రతల్లా పోజులు పెట్టే ఎందరికంటేనో నువ్వు చాలా నయం. జరిగింది చెప్పేశావ్. ఇంతకూ ఎవరతను?''

''ఏమో తెలియదు.''

''వ్వాట్?'' నిర్ఘాంతపోయాడు భూపాల్.

''అవును. నేను చెప్పేది ముమ్మాటికీ నిజం. ఒకసారి మా స్నేహితురాలి పెళ్ళికి వెళ్ళేను మూడేళ్ళ క్రితం...''

హృదయం ఆగినట్లయింది భూపాల్‌కి.

''పెళ్ళికా? ఏ ఊరు?'' ఆత్రంగా అడిగాడు.

''నరసారావుపేట దగ్గర పల్లెటూరు. పెళ్ళినాటి రాత్రి డాబామీద వెన్నెలలో...''

''చాలు, ఇక చెప్పకు రాగిణీ! మై స్వీట్ హార్ట్! నువ్వేనా? అయామ్ లక్కీ'' పరవశంగా ఆమెను అల్లుకుపోయాడు.

రాగిణి అయోమయంగా అతనికేసి చూసింది.

''అతను...అతను మీకు తెలుసా?''

''తెలుసు'' అల్లరిగా అన్నాడు.

''తెలుసా? ఎవరతను? ఇప్పుడెక్కడున్నాడు?''

''ఇక్కడే నీ ఎదురుగా''

''అంటే మీరు... మీరు...'' సంభ్రమంగా చూసింది.

''అవును. అతనే నేను. నేనే అతను. కావాలంటే ఆ చంద్రుణ్ణి అడుగు'' కిటికీలో నుండి రేరాజుని చూపిస్తూ అన్నాడు భూపాల్.

''ఎంత అదృష్టవంతులమండీ మనం. ప్రతిరోజూ ఒకరినొకరం మోసం చేసుకుంటున్నాం అన్న భావనే లేకుండా స్వచ్ఛంగా, నిర్మలంగా...''

''డైలాగ్స్ తర్వాత...'' అన్నాడు భూపాల్ స్విచ్ మీదకు చేతిని పోనిస్తూ.

వలపు వేదిక మీద భూపాలరాగాన్ని ఆలపించబోయే ఆ జంటకు మరోసారి సాక్షీభూతుడయ్యాడు చంద్రుడు.

★

